సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025

suryachitramagazine@gmail.com



# జూనియర్ ఎంట్రీ..! రాజకీయాల్లోకి జూనియర్ ఎన్టీఆర్

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025


**అలనాటి ఎన్టీఆర్.. వెండి తెరమీదే కాదు.. రాజకీయాల్లో చక్రం తిప్పారు. తెలుగు వాడి ఆత్మ గౌరవం అంటూ సీఎం పీఠంపై కూర్చున్నారు. అదే కుటుంబం నుంచి ఇప్పుడు మరో తార అదే రాజకీయాల్లోకి వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. త్వరలోనే ఆయన రాజకీయాల్లోకి రావడం ఖరారైందనే  తెలుస్తోంది.**

# జూనియర్ ఎంట్రీ..! రాజకీయాల్లోకి జూనియర్ ఎన్టీఆర్





తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు, మహానేత నందమూరి తారకరామారావు. ఆయన తెరపై నవరస నట సార్వభౌముడిగా, రాజకీయ రంగంలో ప్రజల నాయకుడిగా నిలిచారు. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ నందమూరి కుటుంబం తెలుగు చిత్రపరిశ్రమలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది. బాలకృష్ణ నేటికీ సీనియర్ స్టార్ హీరోగా కొనసాగుతుండగా.. నేటి తరం వారసుల్లో జూనియర్ ఎన్టీఆర్ దూసుకుపోతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ - గ్లోబల్ స్టార్ తనదైన శైలిలో రాణిస్తూ జూనియర్ ఎన్టీఆర్ స్టార్ హీరోగా కొనసాగుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన %===% లో కొమురం భీమ్ పాత్రతో ఆయన ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా “నాటు నాటు” పాటకు ఆస్కార్ రావడం ద్వారా ఎన్టీఆర్ పేరు గ్లోబల్ స్టార్ గా మార్మోగింది. అయితే ఒకవైపు సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ ఎన్టీఆర్ గురించి పొలిటికల్ గా కూడా ఎప్పుడూ హాట్ టాపిక్ నడుస్తూనే ఉంటుంది.

## గ్యాప్ వచ్చిందా..?

మరోవైపు నందమూరి కుటుంబంలో బాబాయ్ - అబ్బాయిల మధ్య గ్యాప్ వచ్చిందని గత కొంతకాలంగా ఓపెన్ గానే డిస్కషన్ నడుస్తోంది. అప్పుడెప్పుడే బాలకృష్ణ నటించిన ఎన్టీఆర్ బయోపిక్ రిలీజ్ సందర్భంగా ఈవెంట్ లో కలసి కనిపించారు. మళ్లీ ఆ తర్వాత నుంచి బాలయ్య - ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ కలిసి కనిపించలేదు. కుటుంబానికి సంబంధించిన కార్యక్రమాల్లో సైతం ఎడమొహం, పెడమొహం గానే ఉంటున్నారు. కళ్యాణ్ రామ్, ఎన్టీఆర్ మాత్రం కలిసి కనివిన్నా ఫ్యాన్స్‌ని ఖుషి చేస్తున్నారు. 2009 ఎన్నికల్లో టీడీపీ తరఫున ఆయన చేసిన ప్రచారం గుర్తుండిపోయేలా ఉంది. కానీ ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నా, ఆయన పేరు మాత్రం ఎప్పుడూ టీడీపీ చర్చల్లో వినిపిస్తూనే ఉంది. దాంతో ఆయన పొలిటికల్ ఎంట్రీ ఎప్పుడా అని అభిమానులు సైతం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన సోదరి ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీ గురించి షాకింగ్ కామెంట్స్ చేయడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

## ఎంట్రీ అప్పుడే..?

ఇక రీసెంట్ గానే హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన సోదరి నందమూరి సుహాసిని.. ప్రస్తుతం తారక్ సినిమాలతో బిజీగా ఉన్నారు. కానీ సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి వస్తారు అని చెప్పారు. ఈ కామెంట్స్ తో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు మొదలయ్యాయి. చూడాలి మరి ఎన్టీఆర్ ఈ కామెంట్స్ పట్ల ఎలా రియాక్ట్ అవుతారో అని. ఇక ఎన్టీఆర్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఒక మూవీ తెరకెక్కుతుంది. ఈ చిత్రంలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

## రాజకీయ సక్సెస్ పై పాఠాలు

జూనియర్ ఎన్టీఆర్ ఇప్పటికే రాజకీయ పాఠాలు మొదలు పెట్టారు. ఆయన కోసం ఓ సోషల్ మీడియా విభాగం పని చేస్తోంది. రాజకీయాల్లోకి రావడం పక్కా అనే సంకేతాలు ఇస్తున్నారు. రాజకీయాలపై జూనియర్‌కు ఇంట్రెస్ట్ ఉన్నప్పటికీ.. ఇప్పుడు బయట పడటం లేదనేది అందరికీ తెలిసిందే.

## సినీ రాజకీయ జీవితాలను పరిశీలిస్తే..

భారతదేశంలోని రాజకీయాలు సినిమా తారలను కూడా ఆకర్షిస్తున్నాయి. దక్షిణ భారతదేశంలోని కళాకారులు రాజకీయాల్లోకి రావడంతో మొదలైన ఈ ట్రెండ్ నేటికీ కొనసాగుతోంది. ఇందులో చాలా మంది స్టార్లు సక్సెస్ అయితే మరికొందరు కాలక్రమేణ రాజకీయాలకు దూరమయ్యారు. వారిలో గోవిందుడు ఒకరు.

భారతదేశంలోని రాజకీయాలు సినిమా తారలను కూడా ఆకర్షిస్తున్నాయి. దక్షిణ భారతదేశంలోని కళాకారులు రాజకీయాల్లోకి రావడంతో మొదలైన ఈ ట్రెండ్ నేటికీ కొనసాగుతోంది. ఇందులో చాలా మంది స్టార్లు సక్సెస్ అయితే మరికొందరు కాలక్రమేణ రాజకీయాలకు దూరమయ్యారు. వారిలో గోవిందుడు ఒకరు. 2004లో ఎంపీగా గెలిచిన ఆయన 2009లో రాజకీయాలకు దూరమయ్యారు. ఇప్పుడు మరోసారి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ముంబైలోని ఏదో ఒక లోక్‌సభ స్థానం నుంచి ఆయనను బరిలోకి దింపుతారనే చర్చ సాగుతోంది. దీనికి ముందు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ కంగనా రనౌత్‌ను బరిలోకి దింపింది.

## ఎంజీ రామచంద్రన్ నుంచి ఈ ప్రస్థానం మొదలు..

రాజకీయాల్లోకి తారల ప్రవేశం దక్షిణాదిలో తమిళ సినిమా సూపర్ స్టార్ ఎంజి రామచంద్రన్‌తో ప్రారంభమైనట్లు తెలుస్తోంది. సినిమాల్లో అతని విజయాలు చాలా ప్రజాదరణ



3వ పేజీలో...

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025



2వపేజీ తరువాయి...

పదవిలో చాలా కాలం కొనసాగారు. అలాగే దక్షిణాదిలో 300కు పైగా సినిమాలకు పనిచేసిన ఎన్టీ రామారావు రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ 10వ ముఖ్యమంత్రి అయ్యారు. 1983 నుంచి 1994 మధ్య మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు.

## జయలలిత స్పెషల్

సౌత్ స్టార్స్‌లో మరో పెద్ద పేరు జె. జయలలిత. 1977లో అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ ఆమెను రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆమె వెనుదిరిగి చూడలేదు. 1991 జూన్ 24న తొలిసారి ముఖ్యమంత్రి అయ్యి 6 సార్లు ప్రమాణ స్వీకారం చేశారు. చిరంజీవి కూడా సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అయితే అంతగా విజయం సాధించలేక పోయారు. అతని కాలంలోనే పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి కేంద్ర మంత్రి పదవిని అధిరోహించారు.

## సౌత్‌లో స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ సర్వసాధారణం..

తమిళ సినిమా సూపర్‌స్టార్ విజయకాంత్ అయినా, స్క్రిప్ట్ రైటర్ కరుణానిధి అయినా అందరూ రాజకీయాల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. దక్షిణాదిలో దేవుడిగా ఆరాధించే రజనీకాంత్ 2017లో రాజకీయాల్లోకి వచ్చినా 26 రోజుల్లోనే ఆయన ప్రయాణం ముగిసింది. 2021లో తాను స్థాపించిన పార్టీని కూడా రద్దు చేశారు. కమల్ హాసన్ 2018లో మక్కల్ నీది మయ్యమ్ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అలాగే పవన్ కళ్యాణ్, సురేష్ గోపి కూడా రాజకీయాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సూపర్ స్టార్ దళపతి విజయ్ ఇటీవల తమిళగ వెట్రి కజగం అనే రాజకీయ పార్టీని స్థాపించారు.



## రాజేష్ ఖన్నా నుంచి మెగాస్టార్ అమితాబ్ వరకు..

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ 1984 సార్వత్రిక ఎన్నికల్లో రాజీవ్ గాంధీ సలహా మేరకు అలహాబాద్ నుంచి గెలిచారు. అయితే సినిమాల్లో బిజీగా ఉండడంతో అమితాబ్ రాజకీయాలకు దూరమై 1987లో మధ్యలోనే పాలిటిక్స్ నుంచి తప్పుకున్నారు. అయితే ఆయన భార్య జయా బచ్చన్ 2004లో రాజ్యసభ నుంచి ఎంపికై ఎంపీగా, ఎస్పీ నేతగా కొనసాగు తున్నారు. బాలీవుడ్ తొలి సూపర్ స్టార్ రాజేష్ ఖన్నా కూడా రాజకీయాల్లోకి ప్రవేశించి 1991 లోక్‌సభ ఎన్నికల్లో ఎల్‌కె అద్వానీపై నేరుగా పోటీ చేశారు. ఇందులో ఓడిపోయినా 1992లో అదే ఢిల్లీ స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై ఉప ఎన్నికల్లో గెలుపొందారు. అప్పుడు ఆయనపై బీజేపీ అభ్యర్థిగా శత్రుఘ్నసిన్హా పోటీ చేశారు. శత్రుఘ్న సిన్హా 33 ఏళ్లుగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లోని అసన్సోల్ స్థానం నుండి వీజ టిక్కెట్‌పై పోటీ చేసి పార్లమెంటుకు చేరుకున్నారు.

## ఎంట్రీ అప్పుడే..?

ఇక రీసెంట్ గానే హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన సోదరి నందమూరి సుహాసిని.. ప్రస్తుతం తారక్ సినిమాలతో బిజీగా ఉన్నారు. కానీ సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి వస్తారు అని చెప్పారు. ఈ కామెంట్స్ తో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు మొదలయ్యాయి. చూడాలి మరి ఎన్టీఆర్ ఈ కామెంట్స్ పట్ల ఎలా రియాక్ట్ అవుతారో అని. ఇక ఎన్టీఆర్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఒక మూవీ తెరకెక్కుతుంది. ఈ చిత్రంలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రవి బస్రుర్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

## ధర్మేంద్ర రాజకీయ జీవితం.. హేమ మాలిని స్టార్ ధం..

ధర్మేంద్ర 2004 లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్‌లోని బికనీర్ స్థానం నుంచి బీజేపీ టికెట్‌పై గెలిచారు. అయితే ఆ తర్వాత మరే ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2008లో రాజకీయాలకు దూరమయ్యారు. 2019లో ఆయన కుమారుడు సన్నీ డియోల్ కూడా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ టికెట్‌పై గెలుపొందారు. అయితే ఇప్పుడు ఆయనకు రాజకీయాలపై ఆసక్తి లేదని ప్రకటించారు. ఇక హేమ మాలిని చాలా కాలంగా రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. మధుర నుంచి ఎంపీ అభ్యర్థిగా ఈసారి కూడా ఎన్నికల రంగంలో ఉన్నారు.



## సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడాడు.

వినోద్ ఖన్నా రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉన్నారు. 1997లో బీజేపీలో చేరి గురుదాస్‌పూర్ నుంచి ఎంపీ అయ్యారు. జూలై 2002లో, అతను కేంద్రంలో సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రిగా కొనసాగారు. 2003లో విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఈసారి గురుదాస్‌పూర్ నుంచి ఆయన భార్య కవితా ఖన్నాకు టికెట్ ఇవ్వాలని బీజేపీ ప్రతిపాదించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పెద్ద నాయకులలో ఒకరైన రాజ్ బబ్బర్?కు మంచి పేరు ఉంది. ఆయన రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా, మూడుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎంపికయ్యారు. జయప్రద తన రాజకీయ జీవితాన్ని ఎన్టీ రామారావు పార్టీ తెలుగుదేశం నుండి ప్రారంభించారు. ఆ తర్వాత ఎస్పీ ద్వారా నార్త్ ఇండియా పాలిటిక్స్?లోకి ప్రవేశించారు. ఆమె 2019లో బీజేపీలో చేరారు.



## సునీల్ దత్ రాజకీయ జీవితం ఇలా..

సునీల్ దత్, రాజీవ్ గాంధీ మధ్య మంచి స్నేహం ఉంది. ఆయన పట్టుదలతోనే దత్ రాజకీయాల్లోకి వచ్చి ఐదుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004లో కేంద్రంలో యువజన, క్రీడల శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు పరేష్ రావల్, మిథున్ చక్రవర్తి, ప్రకాష్ రాజ్, షబానా అజ్మీ కూడా రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. వీళ్లంతా ఉత్తరాఖండ్?లోని డూన్ స్కూల్ బ్యాచ్?గా చెబుతారు. ఊర్మిళా మటోండ్కర్ కూడా 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. బీజేపీకి చెందిన గోపాల్ శెట్టి చేతిలో ఓడిపోయారు. కొన్ని నెలల తర్వాత ఆమె శివసేనలో చేరారు. భోజ్‌పురి సినీ నటులు మనోజ్ తివారీ, రవి కిషన్, నిరాహువా కూడా బీజేపీ నుంచి పార్లమెంటుకు పోటీ చేశారు. ఈ విధంగా సినిమాకి, రాజకీయాలకు విడదీయలేని అవినాభావ సంబంధం ఉందని చెప్పవచ్చు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





# ఈ వారం ఓటీటీలో వణికించే హారర్ థ్రిల్లర్లు..
# నెక్ట్స్ లెవల్ భయం.. ఓ మలయాళం సినిమా కూడా..

**ఈ ఫ్రైడే ఓటీటీలో కిక్కిచ్చే సినిమాలు రిలీజవుతున్నాయి. యాక్షన్, హారర్, కామెడీ, రొమాంటిక్ ఎంటర్‌టైనర్.. ఇలా అన్నిరకాల చిత్రాలు ఓటీటీప్రియులను అలరించేందుకు రెడీ అయ్యాయి. వాటిలో ఘాటి, హృదయం పూర్వం, సుమతి వళవు చిత్రాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మరి రేపు (సెప్టెంబర్ 26) ఒక్కరోజే ఓటీటీలో రిలీజయ్యే సినిమాలేంటో చూసేద్దాం..**

హారర్ థ్రిల్లర్స్ అంటే ఓటీటీ ఫ్యాన్స్ కు పండగే. ఓటీటీలో ఈ హారర్ సినిమాలు, సిరీస్ లకు ఉండే క్రేజే వేరు. ఈ వారం కూడా కొన్ని హారర్ థ్రిల్లర్లు డిజిటల్ స్ట్రీమింగ్ లో ఆడియన్స్ ను ఎంటర్ టైన్ చేసేందుకు, వణికించేందుకు రెడీ అయ్యాయి. వీటిపై ఓ లుక్కేయండి.

## ఓటీటీలో హారర్ థ్రిల్లర్లు

ఓటీటీలోకి ఈ వారం కొత్త కంటెంట్ వచ్చింది. ఇంకా రాబోతుంది కూడా. ఇందులో హారర్ థ్రిల్లర్లు ఆడియన్స్ ను బాగా ఎంటర్ టైన్ చేస్తున్నాయి. ఓటీటీలో హారర్ థ్రిల్లర్స్ కు ఉండే ఫ్యాన్ బేస్ వేరే లెవల్. వీటికి ఉండే క్రేజ్ వేరు. భాషతో సంబంధం లేకుండా హారర్ థ్రిల్లర్లను తెలుగు ఆడియన్స్ ఎంజాయ్ చేస్తుంటారు. అలాంటి వేరే లెవల్ హారర్ పంచే థ్రిల్లర్లు ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. వీటిపై ఓ లుక్కేయండి.

## అలైస్ ఇన్ బార్డర్ ల్యాండ్

వేరే లెవల్ హారర్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆడియన్స ను భయపెట్టే సిరీస్ ఇది. అలైస్ ఇన్ బార్డర్ ల్యాండ్ సిరీస్ లో భాగంగా సీజన్ 3 ఓటీటీలోకి వస్తోంది. ఇవాళ (సెప్టెంబర్ 25) నుంచే ఈ సీజన్ స్ట్రీమింగ్ అవుతోంది. పాపులర్ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ ప్లాట్ ఫామ్ లో ఈ సీజన్ ఆడియన్స్ కు అందుబాటులోకి వచ్చింది.
ఇది కేవలం హారర్ మాత్రమే కాదు. ఇందులో సైన్స్ ఫిక్షన్, సర్వైవల్, యాక్షన్, ఫాంటసీ, రొమాన్స్ వంటి అన్ని జోనర్లు మిక్స్ అయ్యాయి. సీజన్ 3లో ఉసాగి, అరిసు పెళ్లి చేసుకుంటారు. కానీ జోకర్ కార్డుతో వాళ్ల లైఫ్ తలకిందులవుతోంది.

## వే వార్డ్

నెట్‌ఫ్లిక్స్‌లోనే ఇవాళ స్ట్రీమింగ్ కు వచ్చేసిన మరో హారర్ థ్రిల్లర్ వేవార్డ్. ఇది ఓ మినీ సిరీస్. అకాడమీ నుంచి పారిపోయిన టీన్స్ కు ఎదురయ్యే హారర్ పరిస్థితులతో ఈ సిరీస్ సాగుతుంది. టౌన్ లోని సీక్రెట్స్ ను వీళ్లు ఎలా కనిపెట్టారన్నది ఎంతో ఉత్కంఠతో సాగుతుంది. ఈ మినీ సిరీస్ లో 8 ఎపిసోడ్లున్నాయి. ఒకే రోజు ఇవన్నీ ఓటీటీలోకి వచ్చాయి. దీన్ని మే మార్టిన్ క్రియేట్ చేశారు. ఇందులో మే మార్టిన్, బ్రాండన్, సారా, పాట్రిక్ తదితరులు నటించారు.

## సుమతి వలవు

దేశీ హారర్ ఫ్లేవర్ ను అందించే మలయాళం సినిమా 'సుమతి వలవు'. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ వారమే ఇది డిజిటల్ స్ట్రీమింగ్ కు రానుంది. రేపు (సెప్టెంబర్ 26) జీ5 ఓటీటీలో అడుగుపెడుతుంది సుమతి వలవు. ఇందులో ఒక హంటెడ్ ప్లేస్ ఉంటుంది. దాని పేరు సుమతి వలవు. దీనికి తమిళ మహిళ కొన్నేళ్లుగా కాపు కాస్తుంది. అయితే ఓ గ్రూప్ ఇక్కడ వెళ్లిన తర్వాత జరిగే సంఘటనలు అదిరే థ్రిల్ పంచుతాయి. ఆగస్టు 1న థియేటర్లలో రిలీజైన మలయాళ హారర్ థ్రిల్లర్ సుమతి వలవు సూపర్ హిట్‌గా నిలిచింది. అర్జున్ అశోకన్, గోకుల్ సురేష్ తదితరులు నటించిన ఈ మూవీ ఓటీటీలోకి రాబోతుంది.

## ప్రేమికుడిగా మోహన్‌లాల్ నవ్వులు

'హృదయపూర్వం'తో ఇటీవలే థియేటర్లలో సందడి చేశారు మలయాళ నటుడు మోహన్‌లాల్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించారు. మాళవికా మోహనన్, సంగీత్ ప్రతాప్ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రంలో సందీప్ బాలకృష్ణన్ పాత్రలో మోహన్‌లాల్ ప్రేమికుడిగా కనిపించి.. నవ్వుల్ని పంచుతూ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం జియో హాట్‌స్టార్ వేదికగా శుక్రవారం ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.





## ఇద్దరమ్మాయిలతో...!

ఫహాద్ ఫాజిల్ హీరోగా నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'ఓడుం కుతిర చాదుం కుతిర'. కల్యాణి ప్రియదర్శన్, రేవతి పిళ్లై హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా శుక్రవారం నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమాలో అభిగా ఫహాద్ నవ్వుల్ని పూయించారు. ఇందులో అభి ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోవాలి అనుకోగా ఊహించని విధంగా పెళ్లి ఆగిపోయి ఇంకో అమ్మాయితో పరిచయం ఏర్పడుతుంది. ఆ పరిచయంతో అతడి లైఫ్‌లో వచ్చిన మార్పేంటి? ముందు పెళ్లి చేసుకోవాలనుకున్న అమ్మాయి అతడి జీవితంలోకి తిరిగి వచ్చిందా? తదితర అంశాలతో అల్తాఫ్ సలీమ్ వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందించారు.

## సర్దుకుపోతే సంతో షంగా ఉండొచ్చా?

జీవితంలో కొన్ని విష యాల్లో రాజీపడాల్సి వస్తుంది. మరి నిజంగా అన్నింటికి సర్దుకుపోతూ.. రాజీపడుతున్న వారు సంతోషంగా ఉంటు న్నారా? అనేది తెలియా లంటే 'దూర తీర యాన' సినిమా చూడాల్సిందే. కన్నడ నటుడు విజయ్ కృష్ణ, ప్రియాంక కుమార్ జంటగా తెరకెక్కిన చిత్రం 'దూర తీర యాన'. దర్శ కుడు మన్సోర్ రూపొందిం చారు. ఇటీవలే థియేటర్ల లోకి వచ్చి అలరించిందీ చిత్రం. ఇప్పుడిది శు క్రవారం నుంచి సన్‌నెక్ట్స్ వేదికగా మీ ఇళ్లలో సందడి చేయడానికి రెడీగా ఉంది.



## జియోహాట్‌స్టార్

హృదయపూర్వం (మలయాళ మూవీ)

## అమెజాన్ ప్రైమ్

ఘాటి (తెలుగు మూవీ)
మాదేవా (కన్నడ మూవీ)

## నెట్‌ఫ్లిక్స్

ధడక్ 2 (హిందీ మూవీ)
సనాఫ్ సర్దార్ (హిందీ మూవీ)
ఒడుమ్ కుతిరా చడుమ్ కుతిరా (మలయాళ మూవీ)
ది గెస్ట్ (ఇంగ్లీష్ సిరీస్)
అలైస్ (ఇంగ్లీష్ సిరీస్)
హౌస్ ఆఫ్ గిన్నీస్ (ఇంగ్లీష్ సిరీస్)
మాంటిస్ (దక్షిణ కొరియన్ సినిమా)
ఫ్రెంచ్ లవర్ (ఇంగ్లీష్ మూవీ)
రుత్ అండ్ బోజ్ (ఇంగ్లీష్ మూవీ)
క్రైమ్‌సీన్ జీరో (కొరియన్ వెబ్‌సిరీస్ – కొత్త ఎపిసోడ్)

## జీ5

జనావర్: ద బీస్ట్ వితిన్ (హిందీ సిరీస్)
సుమతి వళవు (మలయాళ సినిమా)

## సన్ నెక్ట్స్

మేఘాలు చెప్పిన ప్రేమకథ (తెలుగు మూవీ)
దూరతీర యానా (కన్నడ మూవీ)

## ఆపిల్ ప్లస్ టీవీ

ఆల్ ఆఫ్ యూ (ఇంగ్లీష్ మూవీ)
ద సావంత్ (ఇంగ్లీష్ సిరీస్)

## లయన్స్ గేట్ ప్లే

డేంజరస్ యానిమల్స్ (ఇంగ్లీష్ సినిమా)

## మనోరమ మ్యాక్స్

సర్కీత్ (మలయాళ మూవీ)

## హులు

ద మ్యాన్ ఇన్ మై బేస్‌మెంట్ (ఇంగ్లీష్ మూవీ)




బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 మూడో వారం నామినేషన్స్ ప్రారంభమయ్యాయి. ఎప్పటిలాగే కంటెస్టెంట్స్ ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్నారు. ఈ వారంలో కూడా ఎక్కువ మంది కంటెస్టెంట్స్ నామినేషన్స్ లో నిలిచినట్లు తెలుస్తోంది. వారెవరో ఇవాళ్టి ఎపిసోడ్ పూర్తయితే కానీ ఫుల్ క్లారిటీ రాదు.
మరోవైపు గత సీజన్ల లాగే ఈ సీజన్స్ లోనూ వైల్డ్ కార్డ్ ఎంట్రీల ఉండనున్నాయని తెలుస్తోంది. ఐదు లేదా ఆరుగురు కంటెస్టెంట్స్ బిగ్ బాస్





రెండో దశలో హౌస్ లోకి అడుగు పెట్టనున్నారని సమాచారం. దివ్వెల మాధురి, కావ్య శ్రీ, రమ్య మోక్ష ,రమ్య మోక్ష, సింగర్ శ్రీ తేజ, జ్యోతి రాయ్ త్వరలోనే హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే వీరి కంటే బిగ్ బాస్ వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్ల లిస్టులో ఒకరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అతను ఇప్పటికే ఒకసారి బిగ్ బాస్ లో సందడి చేశాడు. తనదైన ఆట, మాట తీరుతో ఆడియెన్స్ మనసులు గెల్చుకున్నాడు. ఏకంగా రన్నరప్ గా నిలిచాడు. ఈ నటుడికి బుల్లితెరలో ఓ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం ఈ బుల్లితెర నటుడు హీరోగా మారిపోయాడు. ఏకంగా మూడు సినిమాలు చేస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్ కార్యక్రమాలు కూడా దాదాపు పూర్తి అయ్యాయి. బిగ్ బాస్ నిర్వాహకులు సీజన్ 9 లో ఈ నటుడిని కంటెస్టెంట్ గా పంపనున్నట్లు సమాచారం. అది కూడా రాయల్ కంటెస్టెంట్ గా.. అంటే హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీల కంటే ఈ ముందే ఈ నటుడి ఎంట్రీ ఉండనుందని సమాచారం.ఇంతకీ అతనెవరు అనుకుంటున్నారా?
బిగ్ బాస్ సీజన్ 7 రన్నరప్ అమర్ దీప్ మళ్లీ బిగ్ బాస్ లోకి అడుగు పెట్టనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం హౌస్ లో 13 మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో టీఆర్పీ దృష్ట్యా అమర్ దీప్ ను బి హౌస్ లోకి తీసుకొని వస్తే కచ్చితంగా సీజన్ కి బాగా ఉపయోగపడుతుందని బిగ్ బాస్ టీం భావిస్తోందని సమాచారం. ఇందుకోసం అతనికి ఎంత రెమ్యునరేషన్ అయినా ఇచ్చేందుకు కూడా నిర్వాహకులు రెడీగా ఉన్నారని టాక్.
ఈ విషయంపై ఇప్పటికే బిగ్ బాస్ టీమ్ అమర్ దీప్ ను కూడా సంప్రదించిందని, అతను కూడా పాజిటివ్ గానే స్పందించినట్లు సమాచారం. తన సినిమాల కమిట్మెంట్స్, డేట్స్ ని చూసుకొని బిగ్ బాస్ కు వస్తానని అమర్ దీప్ చెప్పాడని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ రానుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025


# ప్రియాంక ఖోల్‌గడే
# హీరోయిన్



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025





# బర్త్‌డే స్పెషల్

పూరీ జగన్నాథ్ ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత, రచయిత. సెప్టెంబర్ 28న పూరి జగన్నాథ్ పుట్టినరోజు సందర్భంగా... పవన్‌కళ్యాణ్‌తో బద్రి సినిమా ఇతను దర్శకత్వం వహించిన తొలి చిత్రం.

ఇతను దర్శకత్వం వహించిన పోకిరి చిత్రం తెలుగు సినీ చరిత్రలో ఘన విజయవంతమైనదిగా నిలిచింది. కాని ఆ తరువాత వచ్చిన మగధీర దానిని అధిగమించింది. పూరి జగన్నాథ్‌కు ఉత్తమ మాటల రచయితగా నేనింతే చిత్రానికి గాను నంది పురస్కారము లభించింది.

పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన చిత్రాల్లో బద్రి, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి, శివమణి, పోకిరి, చిరుత, నేనింతే, బిజినెస్ మాన్, టెంపర్ తదితర చిత్రాలు ఘన విజయవంతం అయ్యాయి.

పూరి జగన్నాథ్ దర్శకత్వంతో పాటు నిర్మాతగా పోకిరి, పూరిటాకీస్ బ్యానర్ మీద నితిన్ నటించిన హార్ట్ ఎటాక్ చిత్రాన్ని నిర్మించాడు.

అలానే యువ దర్శకులని ప్రోత్సహించేందుకు షార్ట్ ఫిలిం కాంటెస్ట్ ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిని నింపారు. పూరి తన చిత్రాలతో యువతను ఆకట్టుకుంటాడు. అలాగే కొన్ని చిత్రాలలో చిన్న పాత్రలలో నటించాడు.








రామ్‌చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన నేహాశర్మ. ఆ తరువాత పెద్దగా హిట్‌లు అందుకోలేకపోయింది. తెలుగు, హిందీ భాషల్లో కొన్ని సినిమాలు చేసినా, స్టార్‌డమ్ మాత్రం అందుకోలేదు. అయితే తన గ్లామరస్ ఫొటోషూట్లతో, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ నేహా ఎప్పటికప్పుడు లైమ్‌లైట్‌లో నిలిచింది. యూత్‌లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకోగలిగింది. ఆ మధ్య ఓ మూడు నాలుగు వెబ్ సిరీస్‌లు కూడా చేసి ప్రేక్షకులకు దగ్గరయింది. అయితే.. ఈ భామ ఇప్పుడు సరికొత్త ప్రయాణానికి సిద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం, నేహా శర్మ దర్శకురాలిగా కొత్త అవతారం ఎత్తబోతోంది. అది కూడా బాలీవుడ్ స్టార్ అజయ్ దేవ్‌గన్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ పీరియడ్ క్రియేచర్ డ్రామాతో కావడం విశేషం. ఈ చిత్రం 1945 నాటి స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో సాగనుండగా సిద్ధాంత్ చతుర్వేది, మొహిత్ రైనా ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ నుంచి ప్రారంభం కానుంది. 2026లో ఈ చిత్రాన్ని ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. నటిగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన నేహా ఈసారి దర్శకురాలిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ఈ సినిమాతో ఆమెకు మంచి బ్రేక్ దొరుకుతుందా లేదా అన్నది చూడాలి. త్వరలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ బయటకు రానున్నాయి.



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ సిస్టర్ ఖుషి కపూర్ గురించి పరిచయం అక్కర్లేదు. వరుస పరాజయాలతో కెరీర్‌ని ఒక గడిలోకి తెచ్చుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ లాభం మాత్రం కనపడటం లేదు. లవ్ యాపా, నాదానియాన్ లాంటి ఫ్లాపులతో పూర్తిగా నీరసించిపోయిన ఖుషీ కపూర్ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో తన అక్క చేతి నిండా సినిమాలతో దూసుకుపోతుంది. అయిన కూడా ఖుషీ కపూర్ మాత్రం తన కెరీర్ పై నమ్మకంతో ముందుకు సాగుతుంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే.. బికినీలో బీచ్ వెకేషన్స్‌ని ఎంజాయ్ చేయాలంటే కపూర్ సిస్టర్స్ తర్వాతే ఎవ్వరైనా. జాన్వీకపూర్– ఖుషి కపూర్ ప్రతియేటా సీజన్‌కి అతీతంగా మాల్దీవుల విహారయాత్రల్లో ఏంజయ్ చేస్తారు. జాన్వీ కపూర్ టూమచ్‌గా బికినీలు ధరించినా, మరీ ఇలా పేలికలాంటి దుస్తుల్లో కనిపించలేదు. బాలీవుడ్ మెయిన్ స్ట్రీమ్ కథానాయికలు మరీ ఇంతగా చెలరేగిపోతే ఎలా అంటూ, ఘాటుగా రియక్ట్ అవుతున్నారు నెటిజన్స్.. బాలీవుడ్ నాట ఎవరైనా సెలబ్రిటీ పార్టీ ఇస్తున్నారు అంటే అక్కడ ఉండే హంగామా వర్ణించడం రవివర్మకు కూడా అసాధ్యం అనే రీతిలో సాగుతున్నాయి.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025




తెలుగులో అందమైన యాంకర్లలో స్రవంతి చొక్కారపు ఒకరు. హీరోయిన్స్ మించిన అందం ఈ బ్యూటీ సొంతం. చక్కని గ్లామర్ తోపాటు అద్భుతమైన యాంకరింగ్‌తో అలరిస్తూ దూసుకుపోతుంది స్రవంతి. తొలుత యూట్యూబ్ వీడియోలు, ఇంటర్వ్యూలతో పాపులారిటీ తెచ్చుకుంది ఈ బ్యూటీ.  ఆ తర్వాత తెలుగు బిగ్ బాస్ ఓటీటీ సీజన్‌లోకి ఎంట్రీ ఇచ్చి మరింత క్రేజ్ తెచ్చుకుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడుకు మాంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పటికప్పుడు తన హాట్ పిక్స్‌తో నెట్టింట హీట్ పుట్టిస్తూ ఉంటుంది.  రీసెంట్ గా ఈ బ్యూటీ రెడ్ శారీలో వయ్యారాలు ఒలకబోసింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



మానసా వారణాసి... మోడ్రన్ డ్రస్‌లోనూ ముద్దు ముద్దుగా... ఫోటోలు చూశారా?

మానసా వారణాసి... సినిమా ప్రేక్షకులు కొంత మందికి తెలుసు. కానీ, బ్యూటీ పెజెంట్ సర్కిల్‌లో చాలా పాపులర్. ఫెమినా మిస్ ఇండియా బ్యూటీ పెజెంట్ విన్నర్ మానసా వారణాసి. ఆమె తెలుగు అమ్మాయే. పుట్టింది, చదివింది హైదరాబాద్ సిటీలోనే. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త – మాజీ ఎంపీ అశోక్ గల్లా హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ'లో మానసా వారణాసి నటించారు. ఆమెకు తొలి సినిమా అది. మొదటి సినిమా మానసా వారణాసికి ఆశించిన విజయం ఇవ్వలేదు. కానీ, ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. అందులో ఆవిడ ట్రిపుల్ రోల్ చేశారు.  మానసా వారణాసి ఆచితూచి కథలు ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారు. ఆమె ఇప్పుడు రెండు మూడు కథలు ఫైనలైజ్ చేసే పనిలో పడ్డారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025




గ్లామర్ ఫోటోషూట్స్ చేయడంలో, గ్లామర్ షో చేయడంలో నభా నటేష్ రూటే సపరేటు. తగ్గేదే లేదన్నట్టు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోషూట్స్ చేస్తూ ఉంటారు. బాడీకాన్ థై హై స్లిట్ డ్రస్‌లో నభా నటేష్ లేటెస్ట్ ఫోటోషూట్ చేశారు. మీరు చూస్తున్నది ఆ ఫోటోయే. సినిమాలతో కంటే గ్లామరస్ ఫోటోషూట్లతో నభా నటేష్ సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం నభా నటేష్ చేతిలో రెండు పాన్ ఇండియా సినిమాలు ఉన్నాయి. ఒకటి నిఖిల్ ‘స్వయంభూ’. మరొకటి ‘నాగబంధం’. మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయట. అందాలు ఆరబోయడంలో ముందు వరుసలో ఉండే నభా నటేష్. ఎప్పటికప్పుడు తన లుక్స్‌తో కుర్రాళ్లను ఆగమాగం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 26 2025


ప్యార్ కా పంచ్ నామా, సోనుకి టిటుకి స్వీటీ సినిమాలతో పాపులర్ అయిన హాట్ బ్యూటీ ఇషితా రాజ్ శర్మ. గత ఏడాది ప్రస్థానం, యారం, జై మమ్మీ ది సినిమాల్లో నటించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో హాట్ ఫోటోస్ షేర్ చేస్తూ రెచ్చిపోతోంది.



బృందా ఆచార్య కన్నడ చిత్రాలలో పనిచేసే భారతీయ నటి. ఆమె 2021 సంవత్సరంలో తన మొదటి విడుదల ప్రేమమ్ పూజ్యంతో తన కెరీర్‌ని ప్రారంభించింది. ఆమె కౌసల్య సుప్రజా రామ (2023)లో నటించింది. బృందా ఆచార్య నటి జీవిత చరిత్ర బృందా ఆచార్య ఒక భారతీయ చలనచిత్ర నటి, ఆమె ప్రధానంగా కన్నడ చిత్ర పరిశ్రమలో పనిచేసింది. బృందా 2021 సంవత్సరంలో నేనపిరాలి ప్రేమ్ యొక్క ప్రేమమ్ పూజ్యం ద్వారా తన నటనా రంగ ప్రవేశం చేసింది.







పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఎప్పుడెప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న ట్రైలర్ మాత్రం ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. ఇక ఈ ట్రైలర్‌ను వీక్షించిన సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ మేరకు ఆయన వేసిన పోస్ట్ అభిమానులందరినీ ఆకట్టుకుంటోంది.

'మేం ఇన్నాళ్లుగా మిస్ అవుతున్న బెంగాల్ టైగర్ ఇప్పుడు వేటకు బయల్దేరింది..నాతో సహా ప్రతీ అభిమాని కోరిక తీర్చిన, అందరినీ సంతృప్తి పరిచిన సుజీత్ గారికి థాంక్స్.. ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు.. నా ప్రియ మిత్రుడు తమన్ ఇచ్చిన బీజీఎం అయితే నిజంగానే ఫైర్ స్ట్రామ్..

నా హీరో, నా గురువు పవన్ కళ్యాణ్ మామయ్య ప్రతీ ఫ్రేమ్‌లో అద్భుతంగా కనిపించారు.. స్వాగ్, స్టైల్ ఇవన్నీ కూడా ఆయనకు తప్పా ఇంకెవ్వరికీ సాధ్యం కావు అన్నట్టుగా ఉంది.. ఓజీని మనమంతా కలిసి సెలెబ్రేట్ చేసుకోవాల్సిందే' అని ఆయన వేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఓజీ ట్రైలర్ అయితే.. సుజిత్ చేసిన కట్స్, పవన్ కళ్యాణ్ స్టైలీష్, స్వాగ్‌ను మరో యాంగిల్‌లో చూపించడం, ఇక తమన్ బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ ఇలా ప్రతీ ఒక్క విషయంలో అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంది. సెప్టెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. సెప్టెంబర్ 24న పెయిడ్ ప్రీమియర్లకు ఉన్న డిమాండ్ అందరికీ తెలిసిందే. ఇప్పటికే దాదాపు అన్ని చోట్ల టికెట్లు అమ్ముడుపోయాయి. సుజీత్ విజన్, థమన్ సంగీతం, పవన్ కళ్యాణ్ తిరుగులేని శక్తితో 'ఓజీ' బాక్సాఫీస్ వద్ద ఒక పండుగ వాతావరణాన్ని తీసుకు వచ్చేలా ఉంది.



నవరాత్రి శుభారంభం సందర్భంగా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'మర్దానీ 3' పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంచి, చెడుకి జరిగే పోరాటాల్ని 'మర్దానీ 3'లో చూపించబోతోన్నారు. రాణి ముఖర్జీ తనకు ఎంతో ఇష్టమైన, ప్రేమించిన డేర్ డెవిల్ పోలీస్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో మరోసారి కనిపించబోతోన్నారు. మహిషాసురుడిని చంపినప్పుడు దుర్గా మాత శక్తిని తెలిపే 'అయిగిరి నందిని' శ్లోకంతో రిలీజ్ చేసిన పోస్టర్ అదిరిపోయింది. ఓ కేసుని పరిష్కరించడానికి, దాని కోసం తన ప్రాణాలను పణంగా పెట్టే శివానీ సంకల్పం ఎలాంటిదో ఈ పోస్టర్ చెప్పకనే చెబుతోంది.

ఇండియాలో ఉమెన్ సెంట్రిక్‌గా వచ్చిన చిత్రాలు, సిరీస్‌లలో 'మర్దానీ'కి ఉండే ప్రత్యేక స్థానం గురించి అందరికీ తెలిసిందే. సమాజానికి కనువిప్పు కలిగించేలా, కళ్ళు తెరిపించేలా అద్భుతమైన కథలతో 'మర్దానీ' ప్రతీ సారి ఆకట్టుకుంటూనే ఉంటుంది. మన దేశంలో ప్రతిరోజూ జరిగే దారుణమైన నేరాలను అందరూ గుర్తించేలా 'మర్దానీ' ఫ్రాంచైజీలు వస్తుంటాయి.

మర్దానీ (2014), మర్దానీ 2 (2019) వంటి భారీ విజయాల తర్వాత ఈ మూడో అధ్యాయం ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ను ఇచ్చేలా తెరకెక్కిస్తున్నారు. అభిరాజ్ మినావాలా దర్శకత్వంలో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. %=ఖీ% నుంచి ఐకానిక్ ఉమెన్-కాప్ ఫ్రాంచైజీలో భాగంగా రానున్న ఈ మూడో పార్ట్‌ని ఫిబ్రవరి 27, 2026న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. 'ఓజీ' సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా నుండి విడుదలైన ఒక్కో కంటెంట్, ఆ అంచనాలను పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం భారతీయ సినిమాలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా 'ఓజీ' నిలిచింది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం అందరూ వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్ లోని ఎల్.బి. స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల కోలాహలం నడుమ వైభవంగా జరిగిన ఈ వేడుకకు చిత్ర బృందంతో పాటు, సినీ రంగానికి చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. సంగీత దర్శకుడు తమన్, తన బృందంతో కలిసి అద్భుతమైన సంగీత ప్రదర్శనతో అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఈ సినిమాలో తాను ఆలపించిన 'వాషి యో వాషి' గీతాన్ని పవన్ కళ్యాణ్ లైవ్ లో వేదికపై పాడటం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే, ప్రీ రిలీజ్ వేడుకలో అభిమానుల కోసం ప్రత్యేకంగా 'ఓజీ' ట్రైలర్ ను ప్రదర్శించారు. అద్భుతమైన ఈ ట్రైలర్ చూసి, అభిమానుల ఉత్సాహం రెట్టింపు అయింది.

ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "సినిమాల్లో వేసుకునే కాస్ట్యూమ్స్ తో నేనెప్పుడూ ఇలాంటి వేడుకలకు హాజరుకాలేదు. దర్శకుడు సుజీత్ వల్ల, మొదటిసారి ఇలా సినిమా కాస్ట్యూమ్స్ తో వచ్చాను. ఇదంతా అభిమానుల కోసమే. 'వాషి యో వాషి' అనేది జపనీస్ హైకూ(పద్యం). "నువ్వు అందనంత ఎత్తులో ఉన్నావు. నిన్ను నేలకు దించుతాను" అని విలన్ కి హీరో తెలియజేసే సందర్భంలో ఈ హైకూ వస్తుంది. ఓజీతో పెట్టుకుంటే మరణం ఎంత భయంకరంగా ఉంటుందో ఈ పాట ద్వారా చెప్పడం జరిగింది. ఇమ్రాన్ హష్మీ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. 'జలక్ తిక లాజ' అంటూ అప్పట్లో ఉర్రుతలూగించారు. ఆయన అద్భుతమైన నటుడు. సుజీత్ నా వీరాభిమాని. జానీ సినిమా సమయంలో చాలా రోజులు హెడ్ బ్యాండ్ కట్టుకొని తిరిగానని నాతో చెప్పాడు. సినిమా మీద పిచ్చితో ఇక్కడిదాకా వచ్చాడు. సాహో సినిమా తీసిన తర్వాత త్రివిక్రమ్ గారు.. దర్శకుడు సుజీత్ తో మీరు సినిమా చేస్తే బాగుంటుందని, దానయ్య గారి ద్వారా నాకు పరిచయం చేశారు. సుజీత్ కథ చాలా సింపుల్ గా చెప్తాడు. కానీ, సినిమా తీసేటప్పుడు అతని సత్తా తెలుస్తుంది. నేను కాకుండా ఈ సినిమాకి ఇద్దరు స్టార్లు ఉన్నారు. మొదటి స్టార్ దర్శకుడు సుజీత్. రెండో స్టార్ సంగీత దర్శకుడు తమన్. వీళ్ళిద్దరూ ఈ సినిమా కోసం పిచ్చిగా పనిచేశారు. ఈ సినిమా కోసం వీళ్ళు ఒక మాయలోకి వెళ్ళిపోయి, ఆ మాయలోకి నన్ను కూడా తీసుకెళ్లారు. ఈ సినిమాలోని ప్రతి అంశం మిమ్మల్ని రంజింపజేసేలా ఉంటుంది. రవి కె చంద్రన్ గారు, మనోజ్ పరమహంస గారు అద్భుతమైన విజువల్స్ అందించారు. ప్రియాంక మోహన్ గారు ఈ సినిమాలో 80ల నాటి హీరోయిన్ లా కనిపిస్తారు. సినిమాలో మా ఇద్దరి మధ్య అనుబంధం తక్కువసేపే ఉన్నప్పటికీ, చాలా హృద్యంగా ఉంటుంది. మనకి ఇలాంటి జీవితం ఉంటే బాగుండు అనిపిస్తుంది. తక్కువ నిడివిలో అంత చక్కటి ప్రేమకథను చూపించాడు సుజీత్. వెండితెరపై కవిత్వం రాసినంత అందంగా రవి చంద్రన్ గారి విజువల్స్ ఉంటాయి. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురుచూస్తున్నారు. నేను ఖుషి అప్పుడు చూశాను ఈ జోష్. అలాంటి జోష్ మళ్ళీ ఇప్పుడు చూస్తున్నాను. సినిమాలు వదిలేసి నేను పాలిటిక్స్ లోకి వెళ్ళిపోయినా, మీరు నన్ను వదల్లేదు అనిపిస్తుంది. మీరే నాకు భవిష్యత్ ఇచ్చింది. మీరిచ్చిన బలంతోనే ఇప్పుడు ప్రజల కోసం పోరాడుతున్నాను. నేను సినిమా ప్రేమికుడిని. సినిమా చేసేటప్పుడు, సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. అలాగే పాలిటిక్స్ చేసేటప్పుడు, పాలిటిక్స్ తప్ప వేరే ఆలోచన ఉండదు. సినిమా చేసేటప్పుడు.. సినిమా ఎంత బాగా చేయాలి, దర్శకుడు చెప్పింది ఎంత బాగా చేయాలనే ఆలోచన మాత్రమే ఉంటుంది. నాకు జపనీస్ తెలీదు. ఈ సినిమా కోసం నేర్చుకున్నాను. సుజీత్ డైరెక్షన్ టీంకి నా ప్రత్యేక అభినందనలు. నేను డైరెక్షన్ చేసే సమయంలో ఇలాంటి టీం ఉండుంటే.. నేను పాలిటిక్స్ లోకి వచ్చి ఉండేవాడిని కాదేమో. తమన్ టీం కూడా అద్భుతంగా పని చేసింది. ఈ సినిమాలో ర్యాప్ పాడింది మన తెలుగువాళ్లే. తెలుగు వాడంటే ఉరుముతుంది ఆకాశం. శ్రియా రెడ్డి గారు అద్భుతమైన నటి. కరెక్ట్ గా చెప్పాలంటే సివంగి. భవిష్యత్ లో ఆమెతో కలిసి పని చేస్తానని మాట ఇస్తున్నాను." అన్నారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. "ఓజీ సినిమాని దర్శకుడు సుజీత్ మామూలుగా తీయలేదు. మనందరం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారిని ఎలా చూడాలనుకుంటున్నామో అలా చూపించబోతున్నాడు. ఈ సినిమా కోసం రెండేళ్లుగా ఎంతో కష్టపడ్డాడు. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది." అన్నారు.

కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ మాట్లాడుతూ.. "ఇంత పెద్ద క్రౌడ్ నేనెప్పుడూ చూడలేదు. ఇంత ఎనర్జీ నేనెప్పుడూ చూడలేదు. మీ అందరినీ ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది. మీ ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా ఓజీ సినిమా ఉంటుంది." అన్నారు.

ఈ వేడుకలో నటీనటులు శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, వై. రవిశంకర్, కోన వెంకట్ తదితరులు పాల్గొని 'ఓజీ' సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర


రిషబ్ శెట్టి, హొంబాలే ఫిల్మ్స్ "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. 2022లో విడుదలైన ఈ చిత్రం పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. హొంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్‌గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ ని రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు. నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు? అనే డైలాగ్ తో మొదలైన ట్రైలర్ విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులుని కాంతారా ప్రపంచంలోకి తీసుకెళ్ళింది. ఎప్పుడు మనిషి అధర్మం వైపు వెళ్తాడో.. ధర్మాన్ని కాపాడ్డానికి ఆ ఈశ్వరుడు తన గణాలని పంపుతూనే ఉంటాడు. ఈ అన్ని గణాల వచ్చి కొలువైంది ఈ పుణ్యభూమిలో" అనే డైలాగ్ కాంతారా ఎసెన్స్ ని ప్రజెంట్ చేసింది. ట్రైలర్ చివర్లో ఈశ్వరుడి దర్శనం గూజ్ బంప్స్ తెప్పించింది. రిషబ్ శెట్టి ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. యాక్షన్ సీన్స్‌లో నెక్స్ట్ లెవల్ లో కనిపించారు. యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ అద్భుతంగా కనిపించింది. రిషబ్ శెట్టి, రుక్మిణి ప్రేమ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో ఆకట్టుకున్నారు. దర్శకుడిగా రిషబ్ శెట్టి అద్భుతాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఫ్రేమ్ అదిరిపోయింది. అరవింద్ ఎస్ కశ్యప్ కెమెరా వర్క్ మార్వలెస్ గా వుంది. బి అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ ఎమోషన్ ని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్ వినేశ్ బంగ్లాన్ సరికొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశారు. హొంబలే ఫిలింస్ ప్రొడక్షన్ వాల్యూస్ వరల్డ్ క్లాస్ లో వున్నాయి. విజువల్ వండర్‌గా నిలిచిన కాంతార: చాప్టర్ 1 ట్రైలర్ సినిమాపై అంచనాలని రెట్టింపు చేసింది.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర

శుక్రవారం సెప్టెంబర్ 26 2025














నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర



విధి యాదవ్